కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 22 : రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బోర్లం సహకార సంఘం ఆధ్వర్యంలో హన్మాజీపేట్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

కుమ్రంభీం విగ్రహావిష్కరణ

బాన్సువాడ మండలం హన్మాజీపేట్‌లో నాయక్‌పోడు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుమ్రంభీం విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజుతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు కుమ్రంభీం అని వారు కొనియాడారు.

కుమ్రంభీంకు ఘన నివాళి

కామారెడ్డి, అక్టోబర్ 22 : కామారెడ్డిలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం కుమ్రంభీం జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బంద్ విజయవంతం

గాంధారి/ పెద్దకొడప్‌గల్/ బాన్సువాడ టౌన్, అక్టోబర్ 22: హిందూ దేవాలయాలు, దేవత విగ్రహాలను ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ హిందూ ఐక్యత సంఘాల పిలుపు మేరకు మంగళవారం గాంధారిలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని దుకాణాలు, హోటళ్లు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. పిట్లంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. హిందూ సంఘాల నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాలయాలపై దాడి చేసిన వారిని శిక్షించాలని స్థానిక హిందూ సంఘం నాయకులు కోరారు. మంగళవారం బాన్సువాడలో బంద్ నిర్వహించారు. పట్టణంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులను నిత్యం కాలేజీకి పంపించాలి

లింగంపేట/నస్రుల్లాబాద్, అక్టోబర్ 22: తల్లిదండ్రులు తమ పిల్లలను నిత్యం కాలేజీకి పంపించాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం సూచించారు. లింగంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగళవారం ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కాలేజీకి గైర్హాజరు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు కాలేజీకి రావడం లేదని తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయమై కామారెడ్డి డిపో మేనేజర్‌తో మాట్లాడుతామని తెలిపారు. బీర్కూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

మాచారెడ్డి, అక్టోబర్ 22 : మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు డీపీవో శ్రీనివాస్‌రావు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మీరావుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మాచారెడ్డి పీహెచ్‌సీ వైద్యాధికారి ఆదర్శ్‌తో కలిసి సందర్శించారు. ఆయన వెంట ఎంపీడీవో గోపీబాబు, ఎంపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 22 : జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని జాతీయ రహదారులైన 44, 161పై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టేక్రియాల్, పొందుర్తి, భిక్కనూరు గ్రామాల వద్ద ప్రమాదాల సూచికలు ఏర్పాటు చేయాలని, స్టిక్కర్లు అతికించాలని సూచించారు. జంక్షన్ల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేస్తే జరిమానా విధించాలని సూచించారు. మండల స్థాయిల్లో విద్యార్థులతో రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖలు నివేదికలు సమర్పించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో జీబ్రా సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. బ్లడ్ బ్యాంక్‌లో అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, రోడ్డు భవనాల శాఖ ఈఈ రఘు శంకర్, డీఎస్పీ నాగేశ్వర్ రావు, డీఈవో రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, ఆర్టీవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

దవాఖానలను తనిఖీ చేయాలి..

దవాఖానలను తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ కోసం అనుమతులకు సిఫారసు చేయాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. దవాఖానల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతిపాదనలను సంబంధిత అధికారులు చట్టం ప్రకారం పరిశీలించి సిఫారసు చేయాలని అన్నారు. గుర్తింపు పొందిన దవాఖానలో వైద్యుల పేర్లు, వివరాలు తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. చికిత్సకు చెల్లించే టారిఫ్ వివరాల బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్పీ సింధూశర్మ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రమణ, ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

బీబీపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సూజాత శ్రీనివాస్‌గౌడ్ చిన్న కొడుకు అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకొని మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు.
– బీబీపేట్, అక్టోబర్ 23

విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 22 : విద్యుత్ శాఖ – పొలం బాటలో భాగంగా బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో మంగళవారం విద్యుత్ డీఈ ప్రభాకర్ విద్యుత్ ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.

భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ పెద్ద చెరువులో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మత్స్య శాఖ సంఘం సభ్యులు, అధికారులతో కలిసి చేప పిల్లలను వదిలారు. – భిక్కనూరు, అక్టోబర్ 22

గురుకుల పాఠశాల సందర్శన

బీబీపేట్, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. సోమవారం 100 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు పాఠశాలలో వసతుల సరిగ్గా లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. దీంతో కలెక్టర్ స్పందించి అదనపు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి గురుకుల పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ సతీశ్ యాదవ్, తహసీల్దార్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, నాయకులు రమేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధురాలి మృతి

భిక్కనూరు, అక్టోబర్ 22 : ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన భిక్కనూరులో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన దుర్గమ్మ(65) కు ఫిట్స్‌తోపాటు మతిస్థిమితం సరిగా లేదు. ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. మంగళవారం ఉదయం భిక్కనూరు బొబ్బిలి చెరువు వద్దకు వచ్చి బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

'సోలార్ వినియోగం'పై పరిశీలన

నస్రుల్లాబాద్, అక్టోబర్ 22 : మండలంలోని అంకోల్ క్యాంపు గ్రామస్తులు వినియోగిస్తున్న సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. గ్రామ్ ఊర్జా స్వరాజ్ విశేష్ పంచాయతీ అవార్డుకు నామినేషన్ వేయనున్నట్లు డీఎల్పీవో నాగరాజ్ తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దయానంద్, ఎంపీడీవో సూర్యకాంత్, మాజీ సర్పంచ్ రాము, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

భవానీపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

లింగంపేట/బాన్సువాడ టౌన్/నస్రుల్లాబాద్, అక్టోబర్ 22: పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు మంగళవారం లింగంపేట మండలంలో, కోన బాన్సువాడలో, బీర్కూర్, బరంగేడ్గి, దామరంచలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తపస్ ఆధ్వర్యంలో ఈ నెల 28న తహసీల్ కార్యాలయాల్లో వినతిపత్రాల అందజేత, నవంబర్ 5న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందని తెలిపారు.

సంక్షిప్తంగా..

- **దివ్యాంగుల ఎంపిక శిబిరం** - నస్రుల్లాబాద్, అక్టోబర్ 22 :మండలంలోని నెమ్లి సాయిబాబా ఆలయం ఆవరణలో దివ్యాంగుల ఎంపిక శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. నెమ్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పట్లోళ్ల మోహన్‌రెడ్డి ఆర్థిక సహాయంతో, రోటరీ క్లబ్ ఖమ్మం వారి సహకారంతో దివ్యాంగులను ఎంపిక చేసి జైపూర్‌లెగ్స్, ట్రై సైకిళ్లను నెలలోపు అందజేస్తామన్నారు.
- **సీపీఎం జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్** - కామారెడ్డి, అక్టోబర్ 22 : సీపీఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మహాసభలో ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా వెంకట్‌గౌడ్, మోతీరాం, కొత్త నరసింహులు, రవీందర్, సురేశ్, ముదాం అరుణ్, రేణుక, ఖలీల్, అజయ్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.
- **సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత** - రాజంపేట్, అక్టోబర్ 22 : రాజంపేట మండలం ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్నారం తండాలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశాల మేరకు బాధితురాలు అనూషకు సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం నాయకులు అందజేశారు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్ రెడ్డి, మండల యువజన ఉపాధ్యక్షుడు సుభాష్ నాయక్, గ్రామ అధ్యక్షుడు కిషన్, నాయకులు పాల్గొన్నారు.
- **ధర్నాను విజయవంతం చేయాలి** - కామారెడ్డి, అక్టోబర్ 22 : సీడీఎంఏ రాష్ట్ర మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఈ నెల 25న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ కామారెడ్డి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు రాజనర్సు కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుజాతకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు కాలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.
- **రోడ్డు పనుల పరిశీలన** - నస్రుల్లాబాద్, అక్టోబర్ 22 : బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల దేవస్థానం నుంచి నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం బస్వాపూర్ వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు పనులను జాతీయ నాణ్యతా ప్రమాణాల అధికారి సుశీల్ కుమార్ పండిత్ మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఈఈ ఆంజనేయులు, డీఈ శారద, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమార్ ఉన్నారు.
- **పరిసరాలను శుభ్రంగా ఉంచాలి** - బీబీపేట్, అక్టోబర్ 23 : పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేకాధికారి సతీశ్‌యాదవ్ అన్నారు. మండలంలోని ఇస్సా నగర్ గ్రామాన్ని మంగళవారం సందర్శించి పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. గ్రామాభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణ చంద్రోదయకుమార్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.
- **అమరవీరుల సంస్మరణ దినోత్సవం** - కామారెడ్డి, అక్టోబర్ 22 : జిల్లా కేంద్రంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసులు, విద్యార్థులు మానవహారం నిర్వహించారు. పట్టణంలో విద్యార్థులతో కలిసి పోలీసులు అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి

పద్మాజివాడిలో నేలవాలిన పంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామారెడ్డి, అక్టోబర్ 22: వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి, అమర్లబండ, సదాశివనగర్ తదితర గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షానికి వరి నేలవాలింది. పంటలను మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. బోనస్ కోసం రైతులు సన్న రకం వడ్లు సాగుచేశారని, దీంతో వర్షంతో పంట మొత్తం నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం ఖమ్మం, నల్గొండ జిల్లాల రైతుల తరహాలో ఇక్కడి రైతులను కూడా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి పద్మాజివాడ గ్రామ మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి, నాయకులు వంకాయల రవి, ఢాకయ్య, రాజయ్య, గంగాధర్, పర్వయ్య, రైతులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి..

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 22: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. నిత్యం కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు హన్మాండ్లు, శ్రీనివాస్, సంతోష్‌గౌడ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

'నమస్తే' కథనాలకు స్పందన

నమస్తే *దినపత్రికలో సోమవారం ప్రచురితమైన రెండు కథనాలకు అధికారులు స్పందించారు. గోపాల్‌పేటలోని నర్సరీని శుభ్రం చేయించి, మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకున్నారు. లింగంపేటలోని కొనుగోలు కేంద్రం వద్ద విద్యుత్ బీపాలను ఏర్పాటుచేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.*
–లింగంపేట/ నాగిరెడ్డిపేట, అక్టోబర్ 22

కొనుగోలు కేంద్రంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు

లింగంపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. నమస్తే తెలంగాణ దినపత్రికలో ఈనెల 21వ తేదీన 'అంధకారంలో కొనుగోలు కేంద్రం' అనే శీర్షికన కథనం ప్రచురితం కావడంతో సహకార సంఘం సిబ్బంది స్పందించారు. కొనుగోలు కేంద్రంలో పదికి పైగా విద్యుత్ బల్బులు ఏర్పాటు చేశారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

నర్సరీలో మొక్కల సంరక్షణకు చర్యలు..

నాగిరెడ్డిపేట మండల కేంద్రం గోపాల్‌పేటలోని సాంఘిక సంక్షేమ వసతి గృహం ఆవరణంలో ఉన్న హరితహారం నర్సరీలో మొక్కల సం రక్షణకు ఉపాధి హామీ సిబ్బంది మంగళవారం చర్యలు తీసుకున్నారు. 'నర్సరీలో మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం' శీర్షికతో నమస్తే తెలంగాణ లో సోమవారం ప్రచురితమైన వార్తకు స్పందించిన ఉపాధి హామీ ఏపీవో సాయిలు నర్సరీలో మొక్కల మధ్య పెరిగిన గడ్డి, ఇతర మొక్కలను తొలగింపజేశారు. ఈ విషయమై కలెక్టర్, డీఆర్డీవోకు వివరణ ఇచ్చేందుకు ఆయన మంగళవారం కలెక్టరేట్‌కు తరలివెళ్లారు

అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థికి రజత పతకం

రామారెడ్డి, అక్టోబర్ 22: మండలంలోని ఉప్పల్‌వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి కె.ప్రవీణ్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రజత పతకం సాధించినట్లు కోచ్ సురేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన పోటీల్లో ప్రవీణ్ పాల్గొని పతకం సాధించడాని తెలిపారు. ప్రిన్సిపాల్ శివరాం, అధ్యాపకులు మంగళవారం అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక..

గాంధారి, అక్టోబర్ 22: రాష్ట్రస్థాయి అండర్ –17 బాలికల కబడ్డీ పోటీలకు మండలంలోని పేట్‌సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సుచరిత ఎంపికైనట్లు పీఈటీ లక్ష్మణ్‌రాథోడ్ మంగళవారం తెలిపారు. ఈనెల 20వ నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన ఆమెను నిర్వాహకులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో నవంబర్ 3న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సుచరితను హెచ్ఎం కుమారస్వామితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

బాధ్యతలు స్వీకరించిన పశువైద్యాధికారిణి

లింగంపేట, అక్టోబర్22: మండల పశువైద్యాధికారిణిగా హన జోనస్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ఇన్‌చార్జి మండల పశువైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎర్రాపహాడ్ పశువైద్యుడు రమేశ్ నుంచి ఆమె బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు డాక్టర్ రవికుమార్, వెటర్నరీ అసిస్టెంట్ రవి కుమార్, గోపాల మిత్రలు ఎజాజ్, రమేశ్, వెంకట్, మల్లేశ్ తదితరులు స్వాగతం పలికారు.

ఆత్మాకూర్ సహాయ పశు వైద్యాధికారిణిగా దివ్యశ్రీ..

నాగిరెడ్డిపేట, అక్టోబర్22: మండలంలోని ఆత్మాకూర్ సబ్‌సెంటర్ సహాయ పశువైద్యాధికారిణిగా దివ్యశ్రీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశు పోషకులకు అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తానని తెలిపారు.

చెక్కుల అందజేత

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 22: మండలంలో పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి అందజేశారు. గిర్దావర్ శ్రీనివాస్, నాయకులు కుడుముల సత్యనారాయణ, సంజీవ్‌రెడ్డి, బోండ్ల సాయిలు, ప్రతాప్‌రెడ్డి, మామిడి రవీందర్, ఊషాగౌడ్, సామెల్, నారాగౌడ్ పాల్గొన్నారు.

బుగ్గ రామలింగేశ్వరాయంలో కలెక్టర్ పూజలు

కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న పూజారులు

రామారెడ్డి అక్టోబర్ 22: బుగ్గ రామలింగేశ్వరాలయాన్ని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కలెక్టర్ స్వామి వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆర్డీవో రంగనాథరావు, తహసీల్దార్ సువర్ణ, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఎంఈవో ఆనంద్‌రావు తదితరులు ఉన్నారు.

పశువులకు టీకాలు

రామారెడ్డి, అక్టోబర్ 22: మండలంలోని మద్దికుంట గ్రామంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో 82గోవులు, 151గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సహాయ సంచాలకుడు డాక్టర్ సంజయ్‌కుమార్, సిబ్బంది శ్రీనివాస్ రావు, నారాయణ, రమేశ్, ఆంజనేయులు, దశరథ్, రైతులు పాల్గొన్నారు.

నిజాంసాగర్‌కు పెరిగిన ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, అక్టోబర్ 22: నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి 12,150 క్యూసెక్కుల వరద వస్తున్నదని ప్రాజెక్టు ఏఈ శివప్రసాద్ మంగళవారం తెలిపారు. దీంతో ప్రాజెక్టు మూడు గేట్ల ద్వారా అంతే మొత్తంలో నీటిని మంజీరాలోకి వదులుతున్నామన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేత

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 22: ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు దుర్గయ్య కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ మంగళవారం బీమా చెక్కును అందజేశారు. దుర్గయ్య అకస్మాత్తుగా మృతి చెందడంతో బాధిత కుటుంబానికి బజాజ్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.80వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును ఆయన దుర్గయ్య కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు సుభాష్ అప్పు, వ్యాపారి అర్జున్, బజాజ్ ఇన్సూరెన్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 22: అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి జడ్పీహెచ్ఎస్(బాలికల)లో మంగళవారం వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు ఎస్సై బొజ్జ మహేశ్ తెలిపారు. డిగ్రీ, ఇంటర్, పది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు పోటీలను నిర్వహించామన్నారు. విజేతలకు ఈనెల 30వ తేదీన ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో బహుమతులను అందజేస్తామని తెలిపారు.

పోషకాహారం అందించాలి

గాంధారి, అక్టోబర్ 22: మండలంలోని పోతంగల్ కలాన్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి బావయ్య మంగళవారం తనిఖీ చేశారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారం అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం పంచాయతీ అధికారులు నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ సర్వేను పరిశీలించారు. ఆయనవెంట ఎంపీడీవో రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **BODDU KAMALA**, R/o.H.No.1-6-96/1, Zirayath Nagar, Armoor, (D) Nzb. Changed my Name/Surname as **BODDU RAJAMANI W/o. BODDU CHAKRADHAR**
NTZ-334484

CHANGE OF NAME
I, **KONDUR KAVITHA**, R/o.H.No.2-7/1, Kothapally Village, Velpur Mdl., (D) Nzb. Changed my Name/Surname as **KONDURU KAVITHA W/o. KONDURU SWAMY**
NTZ-334484

CHANGE OF NAME
I, **KONDUR SWAMY**, R/o.H.No.2-7/1, Kothapally Village, Velpur Mdl., (D) Nzb. Changed my Name/Surname as **KONDURU SWAMY S/o. KONDURU GANGARAM**
NTZ-334484

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ